'లోపభూయిష్టంగా ఆర్ఆర్ చట్టం'

శివనగర్‌లో సేకరించిన వివరాలను న్యాయవాదులకు అందజేస్తున్న సుదర్శన్

ఖిలావరంగల్, జనవరి 16: బ్రిటిష్ కాలం నాటి ఆర్ఆర్ చట్టం లోపభూయిష్టమైనదని, దీన్ని అడ్డుపెట్టుకొని కొంత మంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య సీసీఐ అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ అన్నారు. శివనగర్‌లోని సమాఖ్య కార్యాలయంలో గురువారం పలు తీర్మానాలు చేశారు. ఉద్దేశపూర్వకంగా ఎగవేతదారులు, వారికి సహకరించిన అధికారులపై 501, 506 సెక్షన్లతో కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. సీఎంఆర్ కేసులపై బకాయిదారులు, సహకరిస్తున్న అధికారులను బాధ్యులను చేస్తూ ప్రైవేటు ఫిర్యాదులు న్యాయస్థానంలో దాఖలు చేయాలని సమాఖ్య తీర్మానం చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ బకాయి మిల్లుల వివరాలు, జిల్లాలో ఆరేళ్లుగా ఉద్దేశపూర్వకంగా రికవరీ కేసులను పెండింగ్‌లో ఉంచిన 37 రైస్ మిల్లులతోపాటు హనుమకొండ, నిజామాబాద్ జిల్లాల వివరాలను సేకరించి న్యాయవాదుల బృందానికి అందించామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు మురారిశెట్టి యశ్వంత్‌కుమార్, రంగరాజు, ఆనందరావు, రాయబారపు భిక్షపతి, బండి అనిల్‌కుమార్, రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యకు సన్మానం

గ్రంథాన్ని అందజేస్తున్న కవి ఐలయ్య

పోచమ్మమైదాన్, జనవరి 16: ఓరుగల్లుకు చెందిన ప్రముఖ కవి, ఆధ్యాత్మిక రచయిత కోవెల సుప్రసన్నాచార్య విరచిత తాజా కావ్యం శ్రీరామకథా సుధ కావ్యం ఆవిష్కరణ నేపథ్యంలో కవి, కేయూ తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు బన్న ఐలయ్య గురువారం సన్మానించారు. హనుమకొండలోని సుప్రసన్నాచార్య ఇంటికి వెళ్లి తన షష్టిపూర్తి అభినందన సంచిక 'విజయ పథం' గ్రంథాన్ని అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి వీఆర్ విద్యార్థి, విజయ పథం గ్రంథ ఉప సంచాలకుడు డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపటి నుంచి బ్లాక్‌స్థాయి క్రీడా పోటీలు

రాయపర్తి, జనవరి 16: మండలంలోని తిర్మలాయపల్లిలో ఈ నెల 18, 19వ తేదీల్లో నెహ్రూ యువకేంద్ర వరంగల్ సారథ్యంలో రాయపర్తి, వర్ధన్నపేట మండలాలకు చెందిన క్రీడాకారులకు బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నెహ్రూ యువకేంద్ర ఆర్గనైజర్ దోమల నవీన్‌కుమార్‌యాదవ్ తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తారని, ఆసక్తి కలిగిన క్రీడాకారులు వివరాల కోసం 95021 26384, 9505496034 నంబర్లలో సంప్రదించాని సూచించారు.

19న సదస్సును జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కందగట్ల మోహన్

కాశీబుగ్గ/వర్ధన్నపేట, జనవరి 16: మానుకోటలో ఈ నెల 19న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందగట్ల మోహన్ పిలుపునిచ్చారు. వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లిలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాటాడారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టనున్న ఈ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల తోపాటు ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఉద్యమకారులు జనగాం కుమారస్వామి, రాజేశ్వర్‌రావు, రవీందర్, కుమార్, రాజు, బుద్ధె శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు. అలాగే, మానుకోట పట్టణంలో నిర్వహించనున్న సభకు భారీగా తెలంగాణ ఉద్యమకారులు తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ ఎండీ అన్వర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఫోరం ప్రతినిధులు బొజ్జ ప్రభాకర్, మాడిశెట్టి లక్ష్మణ్, వన్నాల శ్రీనివాస్, ఆరెల్లి కుమారస్వామి, చిదురాల కేదారి, వెంకట్, షబ్బీర్, సాయన్న, కుమారస్వామి, రమేశ్, విక్రమ్, రమేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, జనవరి 16: తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్ (టీజీఎంఎస్‌సీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు నాలుగు నెలలపాటు నిర్వహించనున్న ఉచిత బేసిక్ ఫౌండేషన్ కోర్సులకు మైనార్టీ అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 15లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేశ్ తెలిపారు. వివరాలకు 0870-2980533, 955056 0175, 9398 860995లో సంప్రదించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా clients 1. శ్రీ వనం వినోద్‌వర్మ . S/o. శ్రీ యాదగిరి, 30సం॥, వృత్తి : బ్యాంక్ ఉద్యోగి R/O. కాజీబుగ్గ, వరంగల్ మరియు 2. శ్రీమతి T. సౌమ్య w/o. శ్రీ వనం వినోద్ వర్మ 28 సం॥, వృత్తి : బ్యాంక్ ఉద్యోగి R/o కాజీబుగ్గ వరంగల్ సిటి గారలు దిది: 16-01-2025 రోజున శ్రీ యతిరాజుల రమేష్ కుమార్ S/o. వెంకట్యోర్లు R/o. వడ్డుపల్లి, హన్మకొండ గారల నుండి ఈక్రింది షెడ్యూల్ దాఖలు పరిచిన ప్లాట్‌ను ఆతను అమ్మమనగా నా Clients కొనుటకు అంగీకరించి దిది: 16-01-2025 రోజున అగ్రిమెంట్ చేసుకొని కొంత సొమ్మును బయనగా ఇచ్చియున్నారు. మరియు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈక్రింద చూపబడిన షెడ్యుల్ ప్లాట్‌పై ఎవరికైనా, ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ క్రింది అడ్రస్‌కు ఒక వారం రోజుల లోపల వ్రాతపూర్వముగా తెలుపగలరు. లేని యెడల, నాక్లయింట్స్ నిరాటంకముగా రిజిస్ట్రేషన్ చేసుకొనెదరు. తదుపరి వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

షెడ్యూల్ ప్లాట్: భూమి జాగా 202.00 చ.గ.లు (or) 168.89 చ.మీ. సర్వే నెం 716 వడ్డుపల్లి రెవిన్యూ గ్రామము, హన్మకొండ సిటి, వడ్డుపల్లి GWMC పరిధిలోనిది ఈ క్రింది హద్దులు కలది : తూర్పు : A. సతీష్ బాబుగారి భూమి జాగ, పడమర : 30' Road, ఉత్తరం : J. ప్రవీణ్‌కుమార్ గారి ప్లాట్, దక్షిణం: A. సురేష్ కుమార్, గారి ప్లాట్.

Sd/- **MATHANGI RAMESH BABU** B.A.,LL.M
ADVOCATE, H.No. 1-9-511, Julywada,
Subedari, Hanumakonda, Cell: 8500582419

నేడు వరంగల్‌కు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు

రాంచందర్

ఖిలావరంగల్, జనవరి 16: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ శుక్రవారం వరంగల్‌కు వస్తున్నట్లు కలెక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్‌లో సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పెద్ద తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి

- నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్న కాంగ్రెస్ సర్కార్
- సొంత ఎజెండా అమలు చేస్తున్న పాలకులు
- రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాయిడి రవీందర్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 16: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి చెందిందని రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని స్వాప్నపురంలో గురువారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల ముందు పెద్ది టఫిడ్‌కో నిధుల నుంచి రూ. 40 కోట్లు తెచ్చారన్నారు. ఆ నిధులతో పట్టణంలో డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నర్సంపేటకు ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిని తెచ్చిన ఘనత పెద్దికే దక్కిందన్నారు. పాకాల, రంగాయ చెరువుకు గోదావరి జలాలు తీసుకొచ్చారన్నారు. నర్సంపేట ప్రాంతంలో ప్రస్తుతం రెండు పంటలకు ఎలాంటి ఢోకాలేదన్నారు. అయితే, కాంగ్రెస్ పాలకులు టఫిడ్‌కో నిధులను పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా కేటాయించలేదని విమర్శించారు. 1వ వార్డు నుంచి 9వ వార్డు వరకు కేటాయించిన సుమారు రూ. 16 కోట్ల విలువైన పనులను రద్దు చేసి కాంగ్రెస్ పాలకులు తన సొంత ఎజెండాను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లేశ్వరి-ఓంప్రకాశ్, నాగిశెట్టి పద్మ-ప్రసాద్, పాషా, రాయిడి కీర్తి-దుష్యంత్‌రెడ్డి, గందె పద్మ-చంద్రమౌళి, దేవోజు తిరుమల-సదానందం, రామసహాయం శ్రీదేవి-సుధాకర్‌రెడ్డి, బాణాల ఇందిర-రాంబాబు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బండి రమేశ్, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డు అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు, దొంగల సురేశ్, పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, గుండెబోయిన కోటి, ఆబోత్ రాజుయాదవ్, నాయిని వేణు, నరేందర్, రచ్చ రఘు, సాంబయ్య, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరుమాండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారపాట్లు లేకుండా సర్వే చేయాలి : జడ్పీ సీఈవో

సంగెం: గవిచర్లలో సర్వే వివరాలు తెలుసుకుంటున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

సంగెం/పోచమ్మమైదాన్/నర్సంపేట/నల్లబెల్లి/వర్ధన్నపేట/రాయపర్తి/చెన్నారావుపేట/ఖానాపురం, జనవరి 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు చేస్తున్న సర్వేలో పొరపాట్లకు తావివ్వొద్దని జడ్పీ సీఈవో రాంరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన సంగెం మండలంలోని గవిచర్ల, కాట్రపల్లి, చింతలపల్లిలో సర్వేను పరిశీలించారు. సర్వేలో లోపాలు ఉంటే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, కార్యదర్శులు, రెవెన్యూ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేను జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టాక్స్ ఆఫీసర్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సోహెల్, వార్డు ఆఫీసర్ ఎల్లేశం సందర్శించారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురంలో సర్వేను తహసీల్దార్ రాజేశ్ పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. నల్లబెల్లి మండలవ్యాప్తంగా అధికారులు సర్వేను ప్రారంభించారు. తహసీల్దార్ ముప్పు కృష్ణ శనిగరంలో సర్వేను పరిశీలించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చేపట్టిన సర్వేను తహసీల్దార్ విజయ్‌సాగర్ పరిశీలించారు. రాయపర్తి మండలంలో ఇంటింటా సర్వేను ప్రారంభించారు. కొత్తూరులో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, సన్నూరులో ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, గట్టికల్‌లో ఎంపీవో కూచన ప్రకాశ్, మొరిపిరాలలో ఏవో గుమ్మడి వీరభద్రం, పోతిరెడ్డిపల్లిలో పీఆర్ ఏఈ తాళ్ల శ్రీప్రియ, ఆరెగూడెంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, పెర్కవేడులో రాయపర్తి పశు వైద్యాధికారి వీరగోని శ్రుతి, ఊకల్‌లో పెర్కవేడు పశు వైద్యాధికారి సుధారాణి సారథ్యంలో అధికారుల బృందాలు ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. చెన్నారావుపేట మండలంలోని ధర్మతండాలో చేపట్టిన సర్వేను జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి పరిశీలించారు. ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్, బుధరావుపేట, ఖానాపురం, మంగళవారిపేటలో సర్వేపై మండల స్పెషలాఫీసర్ సౌజన్య అధికారులకు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో సునీల్‌కుమార్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఏఈ మౌనిక, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

కంట్రోల్ రూమ్‌కు సిబ్బంది కేటాయింపు

ఖిలావరంగల్, జనవరి 16: ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అర్హులకు అందించే క్రమంలో ఏర్పడే సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. ఈ నెల 24 వరకు టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. జడ్పీ జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, డీఆర్డీఏలో కంప్యూటర్ ఆపరేటర్ భానుప్రియ, కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్ సుధీర్‌కుమార్, డీఏవో నుంచి పుర్ఖాన్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తిస్తారని వెల్లడించారు.

ప్రముఖ కళాకారుడు బాలరాజు మృతి

బాలరాజు(ఫైల్)

కరీమాబాద్, జనవరి 16: రంగశాయిపేటకు చెందిన ప్రముఖ నగిషీ కళాకారుడు చిమ్మని బాలరాజు(70) బుధవారం రాత్రి మరణించారు. 40 ఏళ్లుగా తన కళ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని అనేక ఆలయాలకు ఉత్సవ మూర్తులను అందించారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా పలు అవార్డులు పొందారు. నగిషీ శిల్ప కళలో అనేక మందికి ఆయన శిక్షణ సైతం ఇచ్చారు. ఆయన మరణం తీరని లోటని పలువురు కళాకారులు పేర్కొన్నారు. ప్రభుత్వం పేద కళాకారుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. గురువారం బాలరాజు మృతదేహానికి కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

సంగెం, జనవరి 16: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, సివిల్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. మండలంలోని వీఆర్ఎన్ తండా, పల్లార్‌గూడ, చింతలపల్లి శివారుల్లో గుడుంబా స్థావరాలపై గురువారం వర్ధన్నపేట ఎక్సైజ్, సంగెం పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 లీటర్ల సారా, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, సారా తయారీకి ఉపయోగించే 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఒకరిని అదుపులోకి తీసుకుని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. దాడుల్లో వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప, ఎస్సై సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎంహెచ్ డైక్ సెంటర్ సందర్శన

వరంగల్‌చౌరస్తా, జనవరి 16: ఎంజీఎం దవాఖానలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్(డైక్)ను గురువారం డీఎవో డాక్టర్ ప్రకాశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బుద్ధిమాంద్యం, చెవిటి, మూగ, దంత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు అందుతున్న వైద్య సేవల రికార్డులను పరిశీలించారు. వ్యాధి తీవ్రతను గుర్తించి వైద్య సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో సెంటర్ పీడియాట్రీషియన్ డాక్టర్ మంజులనాయక్, డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీలక్ష్మి, డైక్ మేనేజర్ మేరుగు అనిల్‌కుమార్, ఫిజియోథెపిస్ట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పెర్కవేడు మాజీ ఉప సర్పంచ్ మృతి

వెంకటనారాయణ(ఫైల్)

రాయపర్తి, జనవరి 16: మండలంలోని పెర్కవేడుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ బొమ్మెర వెంకట నారాయణగౌడ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నాయకులు ఆయనకు నివాళులర్పించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

స్వప్న(ఫైల్)

నర్సంపేట, జనవరి 16: దవాఖానలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కందికొండ శ్రీనివాస్ భార్య స్వప్న(37) కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నది. దానికితోడు ఇంట్లో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. మానసిక ఇబ్బందులు తాళలేక ఈ నెల 6న ఇంట్లో స్వప్న ఎలుకల మందు తాగింది. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు.

మలిదశ ఉద్యమకారిణి సారమ్మ మృతి

సారమ్మ(ఫైల్)

చెన్నారావుపేట, జనవరి 16: మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చెట్టబోయిన సారమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. సారమ్మ పెత్తందారి వ్యవస్థ, దొరల పాలనకు వ్యతిరేకంగా తన భర్త సహకారంతో ఎన్నో పోరాటాలు చేసి మహిళలకు స్ఫూర్తిగా నిలిచినట్లు స్థానికులు తెలిపారు. సారమ్మ మృతిని గ్రామస్తులు సంతాపం ప్రకటించారు.

పిల్లల గుర్తింపు సర్వే వేగవంతం చేయాలి

గిర్మాజీపేట, జనవరి 16: జిల్లాలోని 13 మండలాల్లో బడి బయట ఉన్న పిల్లల గుర్తింపు సర్వేను వేగవంతం చేసి, ఈ నెల 25లోగా పూర్తి చేయాలని సమగ్ర శిక్షా విభాగంలో పని చేస్తున్న సీఆర్పీ, ఐఈఆర్పీ, డీఎల్ఎంటీలను డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో ఆదేశించారు. జిల్లాలోని 6 నుంచి 14, 15 నుంచి 19 ఏళ్లలోపు బడి బయట ఉన్న పిల్లల వివరాలను వేర్వేరుగా సేకరించాలని కోరారు. అలాగే, 30 రోజుల కంటే ఎక్కువ పాఠశాలలకు రాని విద్యార్థులను డ్రాప్ అవుట్‌గా గుర్తించి వారి వివరాలను 'ప్రభంద్ పోర్టల్'లో నమోదు చేయాలని సూచించారు.

జాబ్‌కార్డు ఉన్న అందరికీ రూ. 12 వేలు ఇవ్వాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామాల సత్యనారాయణ

మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

నర్సంపేట, జనవరి 16: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 12 వేలు అందించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంక్షలు పెట్టి కొంతమంది కూలీలకే పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. గ్రామాల్లో జాబ్‌కార్డు ఉన్న సన్న, చిన్నకారు రైతు కుటుంబాలనే అధికంగా ఉన్నాయని గుర్తు చేశారు. అనారోగ్యం, ఇతర కారణాలతో ఉపాధిహామీ పనులు చేయని వారికి రూ. 12 వేలు ఎగ్గొట్టే కుట్రకు ప్రభుత్వం తెరలేపిందని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె జయపాల్‌రెడ్డి, మోటూరి రవి, తాళ్లపల్లి రాంప్రసాద్, కందుల రాజిరెడ్డి, కడారి కుమారస్వామి, కట్ల సుదర్శన్‌రెడ్డి, భూక్యా వీరన్న, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కొడారి రవన్న, నాయకులు అల్లి రవి, పత్రి కుమారస్వామి, జర్పుల వీరన్న, చుండు ప్రశాంత్, తుత్తూరు రమేశ్ పాల్గొన్నారు.

పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

చెన్నారావుపేట: మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

కాశీబుగ్గ/గీసుగొండ/చెన్నారావుపేట/రాయపర్తి, జనవరి 16: చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, అమీనాబాద్ మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ కాలకొండ లక్ష్మణమూర్తి ఇటీవల మృతి చెందాడు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం బాధితులను పరామర్శించారు. అనంతరం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే, మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల మరణించిన కొమ్మాలు, ఎల్లమ్మ కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి 50 కేజీల చొప్పున బియ్యాన్ని స్థానిక నాయకుల ద్వారా అందించారు. అలాగే, కాశీబుగ్గకు చెందిన నిరుపేద అయిన వెంకటేశ్వర్లు(52) మృతి చెందగా, దహన సంస్కారాల కోసం కూరగాయల మార్కెట్ హోల్‌సెల్ అండ్ రిటైల్ వ్యాపార సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ ఆధ్వర్యంలో రూ. 10 వేలు అందించారు. గీసుగొండ మండలం ఎలుకుర్తికి చెందిన బండారి వెంకటేశ్ మృతి చెందగా, బాల్యమిత్రులు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. రాయపర్తి మండలంలోని వెంకటేశ్వరపల్లికి చెందిన గూబ వెంకటేశ్ మరణించగా, వెంకటేశ్వరపల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యంతోపాటు నిత్యావసరాలు అందజేశారు. అంతేకాకుడా రాయపర్తిలోని ఎస్సీకాలనీకి చెందిన జలగం లావణ్య-రవి దంపతుల పెద్ద కుమారుడు అన్వేశ్ ఊపిరితిత్తులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో హనుమకొండలో చికిత్స పొందుతుండగా, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. మండలకేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రావుల భాస్కర్‌రావు రూ. వెయ్యి అందజేశారు.

అజంజాహీ మిల్లు భవన స్థలాన్ని కాపాడాలి

పోస్టుకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

కాశీబుగ్గ, జనవరి 16: వరంగల్ నర్సంపేటరోడ్డులోని అజంజాహీ మిల్లు స్థలాన్ని కాపాడాలని అఖిల పక్షం అధ్యక్షుడు గంగుల దయాకర్ కోరారు. అఖిల పక్షం అధ్యక్షుడు గంగుల దయాకర్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి కార్డులను పోస్టు చేశారు. ఈ సందర్భంగా రచయిత ప్రొఫెసర్ రామా చంద్రమౌళి మాట్లాడుతూ కార్మికుల భవనాన్ని కూల్చిన స్థలంలో కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ కార్మికుల భవన నిర్మాణానికి రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని సీఎం రేవం